క్లుప్తంగా

నానో యూరియా శ్రేయస్కరం

–జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు

పలమనేరు: యూరియాకు డిమాండ్ ఉన్న ప్రస్తుత తరుణంలో రైతులు వరిపంటకు నానో యూరియాను వాడటం శ్రేయస్కరమని జిల్లా వ్యవసాయఅధికారి మురళీకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని జగమర్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మురళీకృష్ణ హాజరయ్యారు. నానో ఎరువును వాడాలంటూ గ్రామంలో అవగాహన ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడారు. సాంప్రదాయ ఎరువులకు బదులు నానో ఎరువులను వాడాలని రైతులను కోరారు. అలాగే రైతులు అనుమానాలను నివృత్తి చేశారు. ఆ తర్వాత గ్రామ సమీపంలోని ఓ రైతు సాగుచేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. వేరుశననగలో ఆకుమచ్చ తెగులు కనిపిస్తోందని, దీని నిర్మూలనకు ఎకరాకు 200 మిల్లీల ప్రాపికొనోజోల్ ఫంగసైడ్‌ను వాడాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఏఓ సంధ్యారాణి, సెరికల్చర్ ఆఫీసర్ ఫిరోజ్, ఎస్‌బీఐ అధికారులు, రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

సదుంలో భారీ వర్షం



గార్గేయనదిలో వరదనీటి ప్రవాహం

సదుం: మండలంలోని పలు ప్రాంతాలలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు మెరుపులు, ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. సరిహద్దులోని సోమల అటవీ ప్రాంతం ను భారీ వర్షం కురియడంతో గార్గేయ నదిలో వరద నీటి ప్రవాహం పెరిగింది. వేరుశనగ పంటకు ఈ వర్షం మేలు చేస్తుందని రైతులు చెప్పారు.

ఉత్సవాలకు రండన్నా..!

–మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఆహ్వాన పత్రికను మాజీ ఎమ్మెల్యేకు ఇస్తున్న నిర్వాహకులు

వి.కోట : స్థానిక దుర్గా నగర్‌లోని దుర్గామాత ఆలయంలో 22వతేది నుంచి అక్టోబర్ 2 వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఉత్సవాలకు హాజరు కావాలని ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడకు ఆహ్వాన పత్రిక ఇచ్చారు.

ఉద్యోగాలకు 58 మంది విద్యార్థుల ఎంపిక



కంపెనీ ప్రతినిధులను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్

కుప్పం రూరల్: కుప్పం వైసీ జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 58 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్నాథరావు తెలిపారు. కెయిన్స్ టెక్నాలజీస్ (బెంగళూరు) ఇక్కడ ఇంటర్వ్యూలు నిర్వహించింది. విద్యార్థులు డిప్లొమా పూర్తి చేసిన తరువాత ఉద్యోగాల్లో చేరనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అనంతరం కంపెనీ ప్రతినిధులు పూజ, యోగమూర్తి తదితరులను సన్మానించారు. అధ్యాపకులు రామక్రిష్ణారావు, మాణిక్యం, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే స్వచ్ఛ కుప్పం



విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ఎమ్మెల్సీ

కుప్పం: రాష్ట్ర ప్రభుత్వం కుప్పం మున్సిపాలిటీని స్వచ్ఛ కుప్పంగా తీర్చిదిద్దడం తఅందరి సహకారంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రహరీ గోడలపై స్వచ్ఛ కుప్పం చిత్రపటాలను వేయించారు. స్వచ్ఛ కుప్పం–స్వర్ణ కుప్పం నినాదంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించారు.అనంతరం ప్రభుత్వ కార్యాలయాలపై చిత్రపటాల డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్.మునిరత్నం, పీఎంకే ఉడా అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు, రెస్కో చైర్మన్ ప్రతాప్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఓజోన్ పొర పరిరక్షణకు కృషి చేద్దాం



పెద్దపంజాణి: ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవంలో టీచర్లు, విద్యార్థులు



కల్లూరులో..

పెద్దపంజాణి: ఓజోన్ పొర పరిరక్షణకు అందరూ కృషిచేయాలని జీవశాస్త్రం ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని అప్పినపల్లె జెడ్పీ హైస్కూల్లో మంగళవారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, మానవాళి స్వార్థ ప్రయోజనాలకు ఓజోన్ పొర దెబ్బతింటోందన్నారు. దీంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని, దీనిని అరికట్టడానికి పచ్చదనం పెంపు, అడవుల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందన్నారు. భూతాపాన్ని తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుభాషిణి, ఉపాధ్యాయులు శంకర్, ప్రసాద్, హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్లూరులో..

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు హైస్కూల్లో మంగళవారం ప్రపంచ ఓజోన్ దినోత్సవం నిర్వహించారు. కర్బన ఉద్గారాల వలన ఓజోన్ పొరకు కలుగుతున్న నష్టం గురించి, దాని బారిన నుంచి ఓజోన్ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై హెచ్‌ఎం శ్రీవాణి మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్లకార్డులతో అవగాహన ప్రదర్శన నిర్వహించారు.

గంగవరం మండలంలో..

గంగవరం: ఓజోన్ పొర ప్రాముఖ్యత గురించి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల్లలో అవగాహన కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. కల్లుపల్లె జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం బాలచైతన్య మాట్లాడారు. విరివిగా



గంగవరం: ఓజోన్ పరిరక్షణపై వేసిన చిత్రాలను చూపుతున్న విద్యార్థులు

మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అనంతరం ఓజోన్ పొర పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓజోన్ పరిరక్షణపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంకురార్పణతో పవిత్రోత్సవాలు ప్రారంభం

గంగవరం: మండలంలోని టీటీడీ అనుబంధ కీలపట్ల కోనేటిరాయస్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం అంకుర్పారణతో వార్షిక పవిత్రోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. తొలుత ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, తోమాల సేవ, అభిషేకం, అలంకరణ, అర్చన తదితర కైంకర్యాలను నిర్వహించారు. ఘంటానాదం అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించారు. టీటీడీ అర్చక బృందం ఆధ్వర్యంలో సాయంత్రం స్వామివారి అంకురార్పణ కార్యక్రమాన్ని ఆగమోక్తంగా నిర్వహించారు.



ఆలయంలో వేదపండితులు నిర్వహిస్తున్న అంకురార్పణ

నేడు పవిత్ర ప్రతిష్ఠ

బుధవారం ఉదయం పవిత్ర ప్రతిష్ఠ, సాయంత్రం కుంభారాధనలు, హోమం ఉంటుందని టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నీరుకుండ గజేంద్ర తెలిపారు.

మృతునికి పెద్దిరెడ్డి నివాళి



మృతునికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సుబ్రమణ్యంను పరామర్శిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని మతుకువారిపల్లెకు చెందిన విశ్రాంత టీచర్ డీఎస్ ప్రభాకర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఇది తెలుసుకున్న పుంగనూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం మృతుని భౌతిక దేహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, నాథమునిరెడ్డి, గోవిందరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, హేమసుందరరెడ్డి, నిరంజన్‌రెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ వ్యక్తికి పరామర్శ

పులిచెర్ల మండలంలోని పాళెం పంచాయతీ గుట్టమీద దళితవాడలోని వైఎస్సార్‌సీపీకి చెందిన ఎం.సుబ్రమణ్యంను మంగళవారం పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు రెండు నెలల క్రితం బంగారుపాళెంలో జరిగిన మామిడి కాయల రైతుల సదస్సుకు హాజరై తిరిగి వస్తూండగా ఆయన ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స పొందుతున్నాడు. అతడిని పరామర్శించిన పెద్దిరెడ్డి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తగదు

చౌడేపల్లె: రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ఎంతమాత్రమూ తగదని వైఎస్సార్ సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన చౌడేపల్లెలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటుచేశారన్నారు. 2024 ఎన్నికల ముందే విజయనగరం, పులివెందుల కళాశాలల్లో సుమారు 750 మంది వైద్య విద్యార్థులు చదువుకునేవారన్నారు. ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్యవిద్యను కూటమి ప్రభుత్వం దూరం చేస్తోం



మాట్లాడుతున్న విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్

దని విమర్శించారు. సమావేశంలో నాగేంద్ర, మల్లికార్జున, షేర్‌ఖాన్, చాన్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే కమిటీల లక్ష్యం

–గ్రామస్థాయి నుంచి ప్రజల పక్షాన పోరాటం : వజ్ర భాస్కర్‌రెడ్డి

చౌడేపల్లె: గ్రామస్థాయి నుంచి వైఎస్సార్‌సీపీ బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా గ్రామ కమిటీలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి (యాక్టివిటీ) వజ్ర భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. గ్రామ స్థాయిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేసి, ఉత్సాహవంతులను గుర్తించి, పార్టీ సైనికులుగా సిద్ధం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రధాన ధ్యేయంగా సాగాలన్నారు. ఏర్పాటయ్యే కమిటీలు గ్రామస్థాయి నుంచి ప్రజల పక్షాన పోరాటం చేయాలన్నారు. మండలంలో ఆమినిగుంట, లద్దిగం,



మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి

కొండయ్యగారిపల్లె, ఏ.కొత్తకోట, కాగతి పంచాయతీల్లో 'రచ్చబండ' నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పార్టీ మండల కన్వీనర్ నాగభూషణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రుక్మిణమ్మ, వెంకటరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ రవిచంద్రారెడ్డి, నాయకులు చెంగారెడ్డి, సాధిక్, రమేష్‌బాబు, షంషీర్, మోహన్, చలపతినాయుడు, మునీశ్వరరెడ్డి, హస్సేన్, షఫీ, వినోద్‌రెడ్డి, చిన్నా పాల్గొన్నారు.

ఎంపీడీఓగా వెంకటేశ్వర్ రావ్



వి.కోట : ఎంపీడీఓగా వెంకటేశ్వర్ రావ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా అళ్లూరు మండలంలో ఏఓగా పనిచేస్తున్న ఆయన ఉద్యోగోన్నతిపై ఇక్కడికి ఎంపీడీఓగా వచ్చారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న శివయ్య శాంతిపురానికి బదిలీ అయ్యారు. నూతన ఎంపీడీఓకు ఎంపీపీ యువరాజ్ స్వాగతం పలికి సత్కరించారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాటం

పుంగనూరు: పట్టణంలోని గోకుల్ కళ్యాణ మండపంలో మంగళవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశం జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నేతృత్వంలో నిర్వహించారు. రాష్ట్ర నాయకుడు జయరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ అక్రిడిటేషన్లు, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, జీవిత బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామన్నారు. తొలుత రాష్ట్రంలో ఇటీవల కాలంలో మరణించిన జర్నలిస్టులకు సంతాపం వ్యక్తం చేశారు. అలాగే అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సలీం, స్థానిక అధ్యక్షుడు సైపుల్లా, కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు జయచంద్ర, జర్నలిస్టులు ప్రకాష్, మురళి, రామయ్య, గిరి, సతీష్, అప్పు, కార్తీక్, పురుషోత్తం, గణ, మస్త్రిబాబు, కోటారెడ్డి ప్రసాద్, యతీశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

చౌడేపల్లె ఏఈఓగా శివశంకర్



చౌడేపల్లె: మండల ఏఈఓ(వ్యవసాయ విస్తరణాధికారి)గా శివశంకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పుంగనూరు నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆయన మాట్లాడుతూ, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి అధిగ దిగుబడులు సాధించేలా కృషి చేస్తానన్నారు.

అబ్దుల్ అలీమ్‌కు డాక్టరేట్



పుంగనూరు: చౌడేపల్లె మండలం దాదేపల్లెలో ప్రభుత్వ స్కూల్ టీచర్‌గా పని చేస్తున్న డి.అబ్దుల్ అలీమ్‌కు అలియా యూనివర్సిటీ (కోల్‌కత్తా) ఉర్దూ విభాగంలో పీహెచ్‌డీ సోమవారం ప్రదానం చేసింది. ఆయన అలీ అహమ్మద్ ఫాత్మీ సాహిత్య సేవలపై అధ్యయనం చేసినందుకు డాక్టరేట్‌ను ప్రకటించింది. ప్రొఫెసర్ డాక్టర్ నీలోఫర్, ఫిరదౌస్ పర్యవేక్షణలో ఆయన పరిశోధన చేశారు.

ఆక్రమణల తొలగింపు వేగవంతం చేయండి

శాంతిపురం: మండల కేంద్రంలో ఆక్రమణలను గుర్తించి, తొలగింపు పనులను వేగవంతం చేయాలని కుప్పం ప్రాంత అభివృద్ధి అథారిటీ(కడ) ప్రాజెక్టు అధికారి వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన శాంతిపురంలో పర్యటించి ఆక్రమణలను పరిశీలించారు. ఔట్‌పోస్టు వద్ద ఉన్న కూరగాలయ దుకాణాలను పాలారు వంతెన వద్ద ఉన్న పాత రోడ్డుకు తరలించాలన్నారు. ప్రయాణికులకు సౌకర్యవంతంగా బస్ షెల్టర్ నిర్మాణం, మినీ పార్కును అభివృద్ధి చేసేందుకు కడ నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదుట వివాదంలో ఉన్న స్థలం ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పారు. పాలారు నది సమీపంలోని చికెన్ దుకాణాలను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఆ ప్రాంతానికి తూర్పున ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి శ్మశానానికి



అధికారులతో మాట్లాడుతున్న కడ పీడీ వికాస్ మర్మత్

కేటాయించాలని, కేజీఎఫ్ రోడ్డు పక్కన, కాలువపై ఉన్న ఆక్రమణలను 10 రోజుల్లోపు తొలగించాలని ఆదేశించారు. కాలువపై భవన నిర్మాణాలు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివయ్య, ఎస్ఐ నరేష్, ఎంపీడీఓ ఏపీఆర్ కుమార్, హౌసింగ్, పీఆర్ ఇంజినీరింగ్, రెస్కో, ఇరిగేషన్ శాఖల అధికారులు, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

చౌడేపల్లె: మండలంలోని చారాల ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మంగళవారం స్కూల్‌గేమ్స్ అండర్–14, అండర్–17 బాలుర, బాలికల కబడ్డీ పోటీలను ఎంఈఓ కేశవరెడ్డి , హెచ్‌ఎం రేణుక ప్రారంభించారు. వర్షం కారణంగా క్రీడా పోటీలు ఆలస్యంగా ప్రారంభ మైనప్పటికీ హోరా హోరీగా సాగాయి. మండలంలో వివిధ స్కూళ్ల నుంచి 17 జట్లు పాల్గొన్నాయని స్కూల్ గేమ్స్ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు.

విజేతలు వీరే!

సీనియర్ బాలికల విభాగంలో పుదిపట్ల, చౌడేపల్లె, బాలుర సీనియర్ విభాగంలో చౌడేపల్లె, పుదిపట్ల, జూనియర్ బాలుర విభాగంలో చారాల, పుదిపట్ల, బాలికల విభాగంలో పుదిపట్ల, చౌడేపల్లె జట్లు



కబడ్డీ పోటీల్లో తలపడిన బాలికల జట్లు

విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచాయి. ఆ జట్లకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత పీడీ రామచంద్రయ్య, వ్యాయామోధ్యాయులు బసవయ్య, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలపై పోరాటం

పుంగనూరు: నియోజకవర్గంలోని దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాలు చేస్తామని ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు చెన్నరాయుడు హెచ్చరించారు. మంగళవారం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను మండలాల వారీగా చర్చించారు. మానిటరింగ్ కమిటీ సమావేశాల్లో సమస్యలను ప్రస్తావించినా పరిష్కరించడం లేదని, ఇక పోరాటమే శరణ్యమన్నారు. త్వరలోనే దీనిపై కార్యాచరణ సిద్ధం చేస్తామని ప్రకటించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పలమనేరు: మండలంలోని కొలమాసనపల్లె వద్ద ఓ చెట్టుకింద మంగతాయి(లోపల,బయట) పేకాట ఆడుతున్న ఐదుగురిని మంగళవారం అరెస్ట్ చేసి వారి నుంచి రూ.7,210 స్వాధీనం చేసుకున్నట్టు సీఐ మురళీమోహన్ మంగళవారం తెలిపారు. అరెస్ట్ చేసిన వారిలో కొలమాసనపల్లెకు చెందిన రెడ్డెప్ప, కే.గంగాధర్, ఎం.సుబ్బరామప్ప, బాలసుబ్రమణ్యం, అయ్యంరెడ్డిపల్లెకు చెందిన చంద్ర ఉన్నట్టు చెప్పారు. దాడుల్లో ఎస్ఐ లోకేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటలతో క్రమశిక్షణ

వి.కోట : విద్యార్థులకు ఆటలతో క్రమశిక్షణ, మానసిక, శారీరకోల్లాసం పెంపొందుతుందని ఎంఈఓ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఓగు ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. వివిధ విభాగాల్లో నిర్వహించే ఈ పోటీల్లో బాల బాలికలు తమ సత్తా చాటాలని కోరారు.



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓలు, నాయకులు

కార్యక్రమంలో మండల నాయకులు రామన్న, రంగనాథ్, రాంబాబు, శివ, ఎంఈఓ మురుగేష్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆక్రమణల నుంచి దోబీఘాట్ స్థలానికి విముక్తి

రొంపిచెర్ల: రొంపిచెర్ల గ్రామ పంచాయతీలోని నగిరి మడుగువారిపల్లె వద్ద ఉన్న దోబీఘాట్ స్థలాన్ని అగ్ర వర్ణాల వారు ఆక్రమించుకున్నారని రజకులు తహసీల్దార్ అమరనాథ్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన స్పందించారు. ఆయన ఆదేశాలతో వీఆర్వో శ్రీనివాసులు, సర్వేయర్లు సర్వే నంబర్ 1041లో 50 సెంట్ల దోబీఘాట్ స్థలాన్ని సర్వే చేశారు. ఇది దోబీఘాట్ స్థలమేనని నిర్ధారించి వారికి అప్పగించారు. దీంతో రజకులు అప్పటికప్పుడు జేసీబీతో స్థలాన్ని చదును చేశారు. రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



దోబీఘాట్ స్థలంలో ఉన్న అగ్రకులస్తుల పాడి ఆవులు

18న దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక శిబిరం

పలమనేరు:పట్టణంలోని గుడియాత్తం రోడ్డు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న విద్యానగర్ ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 18న పలమనేరు డివిజన్ పరిధిలోని దివ్యాంగ విద్యార్థులకు మెడికల్ అసెస్‌మెంట్ క్యాంపు నిర్వహించనున్నట్టు ఎంఈఓ లీలారాణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరానికి రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, యూడీ ఐడీ కార్డు, స్టూడెంట్ ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, సదరం సర్టిఫికెట్లను వెంట తీసుకురావాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9885377508 (మంగేశ్వరి) సెల్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

విశ్వ బ్రాహ్మణ సంఘ మండలాధ్యక్షుడు మృతి



రెడ్డెప్ప ఆచారి (ఫైల్)

చౌడేపల్లె: విశ్వ బ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు రెడ్డెప్ప ఆచారి (83) మంగళవారం మృతి చెందారు. పదేళ్లుగా ఆయన మండలాధ్యక్షుడిగా ఆయన సంఘం అభివృద్ధి, ఐక్యతకు కృషి చేశారని, ఆయన మృతి సంఘానికి తీరని లోటని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి



సమావేశమైన పార్టీ నాయకులు

సదుం: గ్రామస్థాయిలో వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు పార్టీ కన్వీనర్ రెడ్డెప్ప రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని తిమ్మానాయనపల్లెలో పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు పార్టీ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయడంతోపాటు పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని కన్వీనర్ కోరారుత. కార్యక్రమంలో సర్పంచ్ మురళీరెడ్డి, నాయకులు కల్యాణ భరత్, సాకేతరెడ్డి, శ్రీధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పంటలపై ఏనుగుల దాడి

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని పాతపేట, పూరేదువారిపల్లె, ఆవులపెద్దిరెడ్డిగారిపల్లెలో మంగళవారం తెల్లవారు జామున ఏనుగులు పంటలపై పడి నష్టం కలిగించాయి. పూరేడువారిపల్లెలో మామిడి కొమ్మలు విరిచేశాయి. ఆవుల పెద్దిరెడ్డిగారిపల్లెలో నాగరాజుకు చెందిన వరిపంట, అరటి చెట్లను తొక్కి నాశనం చేశాయి. అక్కడక్కడా డ్రిప్ పైపులను విరిచేశాయి. పది రోజులుగా ఈ ఏనుగులు ఈ ప్రాంతంలోనే తిరుగుతూ రాత్రి



ఏనుగులు తొక్కి తవ్వేసిన వరిపంట

పూట పంటలపై పడి నాశనం చేస్తున్నాయని రైతులు లబోదిబోమంటున్నారు.

వాలీబాల్ విన్నర్స్‌కు అభినందన



విజేతల జట్లకు మెడల్స్ అందజేసి అభినందిస్తున్న హెచ్‌ఎం, టీచర్లు

చౌడేపల్లె: మండలంలోని మేకలచిన్నేపల్లెలో ఇటీవల జరిగిన అండర్–14,17 వాలీబాల్ పోటీల్లో జూనియర్ బాలికల విభాగంలో విన్నర్స్‌గా నిలిచిన కాటిపేరి క్రీడాకారిణులను మంగళవారం హెచ్‌ఎం అశ్వర్థనారాయణ అభినందించారు. అలాగే, జూనియర్ బాలుర విభాగం, సీనియర్ బాలికల విభాగంలోనూ రన్నర్స్‌గా స్కూల్ జట్టు నిలిచింది. ఆయా జట్లను పీడీ భవాని, టీచర్లు అభినందించారు. క్రీడల్లో కాటిపేరి ఉన్నత పాఠశాల క్రీడాకారులు రాబోవు క్రీడల్లోనూ సత్తా చాటాలని ఆకాంక్షించారు.

'స్వస్థ్ నారీ' విజయవంతం చేయండి



పులిచెర్లలో సిబ్బందితో ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

పులిచెర్ల(కల్లూరు): మండలంలో బుధవారం నుంచి అక్టోబరు 2 వరకు నిర్వహించనున్న స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పరివార్ కార్యక్రమాన్ని సమష్టిగా విజయవంతం చేయాలని పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసరు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహిళలు, తల్లీబిడ్డలకు, బాలికలకు, వయో వృద్ధులకు వైద్య పరీక్షలు చేస్తామని, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం పోస్టర్ల ప్రదర్శనతో సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అపర్ణ, పబ్లిక్ హెల్త్ నర్సు శ్రీదేవి, సూపర్‌వైజర్ పురుషోత్తం, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.